ఆరోగ్యం మరియు మానవ సేవల విభాగం

# డెవలప్మెంటల్ డిజబిలిటీస్ DD మాఫీ డివిజన్: సర్వీస్ సారాంశం

2024

NEBRASKA
Good Life. Great Mission.

# ప్రీవొకేషనల్

*క్రింద పేర్కొన్న సర్వీస్ నిర్వచనం మరియు పరిమితులలో అన్నీ వివరాలు మరియు ఆవశ్యకతలు చేర్చబడవు. సర్వీస్ ప్రమాణాలు, పరిమితులు, ప్రొవైడర్ రకాలు మరియు అర్హతలు మరియు రీయింబర్స్మెంట్ సమాచారం కోసం తగిన మెడిక్ఎయిడ్ HCBS DD మాఫీని చూడండి.*

## మాఫీ లభ్యత

కంప్రెహెన్సివ్ డెవెలప్మెంటల్ డిజబిలిటీస్ (CDD) మాఫీ
డెవెలప్మెంటల్ డిజబిలిటీస్ అడల్ట్ డే (DDAD) మాఫీ

## NFOCUS సర్వీస్ కోడ్‌లు

**ప్రీవొకేషనల్ - ఏజెన్సీ - చిన్న సమూహం, ఏజెన్సీ - పెద్ద సమూహం, లేదా వ్యక్తిగతం** 8362

## సర్వీస్ నిర్వచనం

ప్రీవొకేషనల్ అనేది ఒక హాబిలిటేటివ్ సర్వీస్, పాల్గొనేవారు తమ ప్రయోజనానికి సంబంధించి, భవిష్యత్తులో కమ్యూనిటీ, ఇంటిగ్రేటెడ్ సెట్టింగ్‌లో ఉద్యోగాన్ని పొందడంలో సహాయపడటం కోసం సాధారణ నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడుతుంది.

## ప్రధాన నియమాలు

A. పాల్గొనేవారు తమ అవసరాల ఆధారంగా ప్రతి సర్వీసును ఎంచుకోవాలి.

1. సర్వీసులు స్వతంత్రతను మరియు కమ్యూనిటీలో కలిసిపోవడాన్ని మెరుగుపరచాలి; మరియు
2. ఎంచుకున్న మాఫీ సర్వీసులు మరియు వాటిని అందించే వారి గురించి పాల్గొనేవారి వ్యక్తిగత సపోర్ట్ ప్లాన్ (ISP)లో డాక్యుమెంట్ చేయాలి.

B. ప్రీవొకేషనల్‌లో ఇవి ఉంటాయి:

1. కమ్యూనిటీలో ఉద్యోగం సాధించడానికి సమగ్ర లక్ష్యాన్ని కలిగి ఉండటం;
2. ఉద్యోగ-పనులకు ప్రత్యేకించబడినవి కాకుండా సాధారణంగా ఉపయోగించే అభివృద్ధి నైపుణ్యాలు;
3. పాల్గొనేవారు వొకేషనల్ రీహాబిలేషన్ సర్వీసుల కోసం వెయిటింగ్ లిస్టులో ఉన్నప్పుడు ఉద్యోగ సంబంధిత విస్తృత లక్ష్యాలు మరియు హాబిలిటేటివ్ కార్యక్రమాలు; మరియు
4. రోజువారి జీవనం, ఆరోగ్య నిర్వహణ, మరియు పర్యవేక్షణ కార్యకలాపాలలో మద్ధతు అందిస్తుంది.

C. ప్రీవొకేషనల్ ఒక హాబిలిటేటివ్ సర్వీస్ మరియు ఇందులో హాబిలిటేషన్ కార్యక్రమాలు చేర్చబడాలి. వ్యక్తిగత హాబిలిటేషన్ కార్యక్రమాలను తప్పక నిర్వహించాలి, మరియు సర్వీసును అందించే ప్రతిసారి డేటాను రికార్డ్ చేయాలి.

D. నైపుణ్యాలను అభివృద్ధే చేయడం కోసం ప్రీవొకేషనల్ హాబిలిటేషన్ కార్యక్రమాలకు ఉదాహరణలలో ఈ క్రిందివి ఉంటాయి అయితే వీటికే పరిమితం కావు:

1. ఇతరులతో సమర్థంగా మాట్లాడటం;
2. సాధారణంగా ఆమోదించే సామాజిక నైపుణ్యాలు మరియు దుస్తులు;
3. బహుళ-దశల ఆదేశాలు మరియు సూచనలను అనుసరించడం;
4. పొడిగించిన సమయాల పాటు పని చేస్తూ ఉండటం;
5. ప్రస్తుత పరిశ్రమలో సాంకేతికతను ఉపయోగించడం;
6. సాధారణ సమస్య-పరిష్కార నైపుణ్యాలు మరియు వ్యూహాలు; మరియు
7. అనేక పరిస్థితులలో సాధారణ భద్రత మరియు మొబిలిటీ నైపుణ్యాలు.

E. ఈ సర్వీసులో కొంత భాగాన్ని వర్చువల్‌గా కూడా అందించవచ్చు, ఇందులో ఈ క్రింది వాటితో సహా, అయితే వీటికే పరిమితం కాకుండా ఉంటాయి:

1. వర్చువల్ క్యూయింగ్ మరియు వర్చువల్‌గా అందించగలిగే ఇతర మద్దతులతో పాల్గొనేవారి అవసరాలను తప్పక తీర్చాలి;
2. బేసిక్ మరియు ఇంటర్మీడియెట్ ఫండింగ్ టైర్‌లో పాల్గొనేవారికి అందుబాటులో ఉంటాయి;
3. ప్రతివారం అందించే ప్రీవొకేషనల్‌ను వ్యక్తిగతంగా అందించాలి;
4. వారంలో వర్చువల్‌గా అందించే మద్దతుల పని గంటలు అన్నీ కలిపి 10 గంటలు మించకూడదు; మరియు
5. ఈ 10 గంటలు డే సర్వీస్‌లు, వారానికి అందించే 35 గంటల క్యాప్‌లో చేర్చబడతాయి.

F. ప్రీవొకేషనల్‌లో ఈ క్రింది పరిమితులు ఉంటాయి:

1. ప్రీవొకేషనల్ ప్రధానంగా విభిన్న ప్రదేశాలలో కమ్యూనిటీలో అందించబడుతుంది.
2. ప్రొవైడర్ స్వంతమైన లేదా లీజుకు తీసుకున్న, నడిపిస్తున్న, లేదా నియంత్రిస్తున్నా డే సర్వీస్ విధానంలో ఇతర మాఫీ సర్వీసులు అందిస్తున్న అదే ప్రదేశంలో ప్రీవొకేషనల్‌ను అందిస్తుంటే, ఇతర మాఫీ సర్వీసులను అందిస్తున్న ఉద్యోగి ఒకే సమయంలో ప్రీవొకేషనల్ సర్వీసులను అందించలేరు.
3. ప్రీవొకేషనల్‌ను 12 వరుస నెలలకు మించి ఉపయోగించకూడదు.
4. పాల్గొనేవారు ప్రీవొకేషనల్‌ను ఇతర రోజువారి సర్వీసులతో కలిపి పొందవచ్చు, అయితే అన్నీ కలిపి మొత్తం వారానికి 35 గంటలను మించరాదు. సోమవారం ఉదయం 12:00 నుండి ఆదివారం రాత్రి 11:59 వరకు ఒక వారంగా నిర్వచించబడుతుంది. ఇతర డే సర్వీసులు:

    a. అడల్ట్ డే;
    b. బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్;
    c. కమ్యూనిటీ ఇంటిగ్రేషన్;
    d. డే సపోర్ట్‌లు;
    e. మెడికల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్;
    f. చిన్న సమూహాల వొకేషనల్ సపోర్ట్;
    g. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ - ఫాలో-ఎలాంగ్; మరియు
    h. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ - ఇండివిడ్యువల్.

5. ప్రీవొకేషనల్ ఈ క్రింది వాటితో సహా పబ్లిక్ ఎడ్యుకేషన్ ద్వారా లభించే ఏదైనా సర్వీస్ లేదా సర్వీసులో భాగంగా ఉండదు:

    a. ఆఫ్టర్-స్కూల్ పర్యవేక్షణ మరియు ఎండాకాలం విరామాలు, షెడ్యూల్ చేసిన స్కూల్ సెలవులు, మరియు టీచర్ ఇన్-సర్వీసు వంటి స్కూల్ సెషన్ లేని సమయాల్లో పగటిపూట సర్వీసులతో సహా స్థానిక స్కూల్ డిస్ట్రిక్ట్ కార్యక్రమాలు;
    b. ఎంచుకున్న స్కూల్ (పబ్లిక్, ప్రైవేట్, లేదా హోమ్)తో సంబంధం లేకుండా పాల్గొనే వారి కోసం స్థానిక స్కూల్ డిస్ట్రిక్ట్ ఏర్పాటు చేసిన స్కూల్ గంటలలో; మరియు
    c. అందించే లేదా లభించే విద్యా సర్వీసుల గంటలు, వారానికి 35 గంటల డే సర్వీసుల మొత్తంలో చేర్చబడతాయి.

6. ప్రీవొకేషనల్ మెడిక్ఎయిడ్ స్టేట్ ప్రణాళిక, ఇతర HCBS మాఫీ సర్వీసులు లేదా వొకేషనల్ రీహాబిలిటేషన్ ద్వారా అందించే ఇతర పోల్చదగిన సర్వీసులతో ఓవర్‌ల్యాప్, భర్తీ, లేదా డూప్లికేట్ అవ్వకూడదు.
7. ఈ క్రింది పరిస్థితులలో ప్రీవొకేషనల్ సర్వీసును ముగించాలి:

    a. వొకేషనల్ రీహాబిలిటేషన్‌తో ఉద్యోగ అన్వేషణ ప్రారంభమయినప్పుడు; లేదా
    b. దానిని 12 నెలలు ఉపయోగించినప్పుడు.

## ప్రొవైడర్ ఆవశ్యకతలు

*క్రింద పేర్కొన్న సమాచారంలో ప్రొవైడర్‌ల ఆవశ్యకతలు అన్నీ చేర్చబడలేదు. ఈ నిర్దిష్ట DD సర్వీస్‌ల ప్రొవైడర్‌ల గురించి సాధారణ సమాచారం కోసం ఉద్దేశించబడింది.*

A. మాఫీ సర్వీసుల ప్రొవైడర్‌లు అందరూ:

1. మెడిక్ఎయిడ్ ప్రొవైడర్ అయ్యి ఉండాలి;
2. నెబ్రాస్కా అడ్మినిస్ట్రేటివ్ కోడ్ మరియు నెబ్రాస్కా స్టేట్ చట్టాలకు వర్తించే అన్నీ శీర్షికలకు అనుగుణంగా ఉండాలి;
3. మెడిక్ఎయిడ్ విభాగం మరియు దీర్ఘ-కాల సంరక్షణ సర్వీస్ ప్రొవైడర్ ఒప్పందంలో వివరించిన ప్రమాణాలను పాటించాలి;
4. అభ్యర్థించినప్పుడు DHHS శిక్షణలను పూర్తి చేయాలి; మరియు
5. యూనివర్సల్ జాగ్రత్తలను తీసుకోవాలి.

B. ప్రీవొకేషనల్‌ను DD ఏజెన్సీ ప్రొవైడర్ ద్వారా అందించవచ్చు.

1. DD ఏజెన్సీ ప్రొవైడర్ అనేది DD సర్వీసులను అందించడానికి మెడిక్ఎయిడ్ ప్రొవైడర్‌గా నమోదు చేసుకున్న మరియు DHHS ద్వారా ధృవీకరణ పొందిన కంపెనీ మరియు ఇది ఈ క్రింది బాధ్యతలను కలిగి ఉంటుంది:

a. పాల్గొనేవారితో కలిసి పని చేసే ఉద్యోగులను నియమించడం మరియు పర్యవేక్షించడం;
b. అర్హతలు, అనుభవం మరియు ప్రదర్శించిన సామర్థ్యాల ఆధారంగా సిబ్బందిని నియమించడం;
c. అవసరమైన సంరక్షణ స్థాయిని అందించడానికి సిబ్బందికి అర్హత ఉండేలా శిక్షణను అందించడాన్ని నిర్ధారించాలి;
d. శిక్షణ ప్రణాళికలు DHHSకు అందుబాటులో ఉంచడానికి అంగీకరించాలి;
e. సర్వీసుల తగినంత లభ్యత మరియు నాణ్యతను నిర్ధారించాలి; మరియు
f. ఇతర అడ్మినిస్ట్రేటివ్ విధులు.

C. ప్రీవొకేషనల్ స్వీయ-నిర్దేశం కాదు.
D. పాల్గొనేవారి సంరక్షకుడు లేదా ఇతర చట్టబద్ధంగా బాధ్యత ఉన్న వ్యక్తి కాకుండా, ఇతర ఆవశ్యకతలను అన్నిటినీ అందుకునే ఒక పాల్గొనేవారి బంధువు ప్రీవొకేషనల్‌ను అందించవచ్చు. ఈ సర్వీస్ కేవలం ఏజెన్సీ ప్రొవైడర్ నుండి మాత్రమే అందించబడుతుంది కాబట్టి, బంధువు తప్పనిసరిగా ఏజెన్సీ ప్రొవైడర్ ఉద్యోగి అయ్యి ఉండాలి.

## రేట్లు

A. ప్రీవొకేషనల్‌ను పాల్గొనేవారి వార్షిక స్వతంత్ర బడ్జెట్ మొత్తం నుండి కొనుగోలు చేయాలి.
B. ప్రీవొకేషనల్ గంటల ప్రాతిపదికన రీయింబర్స్ చేయబడుతుంది.
C. రేట్లు సర్వీసును అందుకుంటున్న వ్యక్తుల సంఖ్య పై ఆధారపడతాయి:

1. ఒక వ్యక్తి (ఒక పాల్గొనే వ్యక్తి);
2. ఇద్దరు నుండి ముగ్గురు పాల్గొనేవారు ఉండే చిన్న సమూహం మరియు
3. నలుగురి నుండి అయిదుగురు పాల్గొనేవారి పెద్ద సమూహం.

D. ప్రీవొకేషనల్ కోసం రవాణా ఖర్చు:

1. ప్రీవొకేషనల్ అందించే సమయంలో రేటులో ఇది చేర్చబడుతుంది;
2. ప్రీవొకేషనల్ ప్రారంభమయ్యే చోటుకు వెళ్ళడానికి అయ్యే రవాణా ఖర్చు రేటులో చేర్చబడదు; మరియు
3. ప్రీవొకేషనల్ ముగిసే చోట నుండి తిరిగి వెళ్ళడానికి అయ్యే రవాణా ఖర్చు రేటులో చేర్చబడదు.

E. DD రేట్లు DD ప్రొవైడర్ వెబ్‌పేజీపై జాబితా చేయబడతాయి.

1. ఒక సమయంలో కేవలం ఒక ఫీజు షెడ్యూల్ మాత్రమే అమలులో ఉంటుంది.
2. ప్రతి షెడ్యూల్‌కు ప్రారంభ తేదీ ఉంటుంది; ఫీజు షెడ్యూల్ ఇకపై చెల్లుబాటు కానప్పుడు ముగింపు తేదీ జోడించబడుతుంది.